

బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లో కామదహనంలో పాల్గొన్న నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు



హోలీ సంబురాల్లో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ నాయకులు



హోలీ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, బీఆర్ఎస్ శ్రేణులు

ఉత్సాహంగా రంగుల పండుగ

- వీధివీధిలో హోలీ సందడి
- రంగుల్లో మునిగి తేలిన చిన్నారులు, యువత, మహిళలు
- వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు

బంజారాహిల్స్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): హోలీ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. యువత రోడ్ల మీదకు వచ్చి హోలీ ఆడుతూ సందడి చేశారు. వీధులన్నీ రంగులమయంగా మారాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, శ్రీనగర్‌కాలనీ, ఎన్‌బీటీనగర్, ఎల్లారెడ్డిగూడ తదితర ప్రాంతాల్లో బస్తీలు, కాలనీల్లో హడావుడి సంతరించుకుంది. బంజారాహిల్స్‌లో ఈశాన్య రాష్ట్రాలకు చెందిన వారు అధికంగా ఉండే కాలనీలో సంప్రదాయ బద్ధంగా కామ దహనం నిర్వహించారు. ఆవు పేడతో తయారు చేసి పిడకలు, ఇతర సామగ్రి వేసి పూజాధికాలు నిర్వహించిన అనంతరం దహన, హోలీ సంబురాలు చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లో జరిగిన కామ దహనంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు. సాగర్ సొసైటీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ నాయకులు హోలీ సంబరాలు చేసుకున్నారు. ఎల్లారెడ్డిగూడ గంగాధర భక్త సమాజ్ ఆధ్వర్యంలో కామ దహనం చేసి హోలీ వేడుకలు నిర్వహించారు.



బంజారాహిల్స్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో..

ఎర్రగడ్డ, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగితేలారు. ఎర్రగడ్డలోని పలు ప్రాంతాలు, కూడళ్లు రంగులమయమయ్యాయి. గురువారం అర్ధరాత్రి నుంచే యువత సందడి చేసింది. కొన్ని ప్రాంతాల్లో డీజేలను ఏర్పాటు చేసుకొని స్టెప్పులు వేస్తూ ఎంజాయ్ చేశారు. ఎర్రగడ్డ షీప్ ఆర్గనైజేషన్ అనాథాశ్రమం ఆధ్వర్యంలో చిన్న పిల్లలు హోలీ సంబురాలు జరుపుకున్నారు. బీజేపీ నాయకురాలు దేరంగుల ప్రసన్న తన సహచరులతో కలిసి వేడుకలు చేసుకున్నారు.

యూసుఫ్‌గూడ డివిజన్‌లో..

యూసుఫ్‌గూడ, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో కామ దహనం చేసి ఘనంగా హోలీ వేడుకలు చేసుకున్నారు. చిన్నారులు, యువత, మహిళలు రంగుల్లో మునిగితేలారు.

బోరబండలో..

బోరబండ, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): బోరబండ, రహ్మత్‌నగర్ డివిజన్ల పరిధిలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. కులమతాలు, వయసు, లింగ బేధం లేకుండా అందరూ హోలీ సంబరాలు చేసుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. డివిజన్ రాజ్‌నగర్‌లో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, నగర బీసీ సంఘం కార్యదర్శి మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

అమీర్‌పేటలో..

అమీర్‌పేట, మార్చి 14(ఆంధ్రజ్యోతి): హోలీ వేడుకలను అమీర్‌పేట డివిజన్‌లో వైభవంగా నిర్వహించారు. అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ శేషకుమారి బీఆర్ఎస్ నాయకులతో కలిసి తన నివాసం వద్ద హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, శ్రీలక్ష్మి, కూతురు నర్సింహ, కట్టా బలరాం, నాగలక్ష్మి, లత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డలో హోలీ వేడుకలు చేసుకుంటున్న చిన్నారులు, యువతులు



లక్ష్మీనరసింహనగర్‌లో చిన్నారుల సందడి



యూసుఫ్‌గూడలో రంగుల్లో మునిగితేలుతున్న యువత



చిన్నారులతో కలిసి హోలీ వేడుకల్లో సంఘ సేవకుడు కల్లెం శ్రీనివాస్‌రెడ్డి



ఖైరతాబాద్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువత



దాసోజు శ్రవణ్ దంపతులకు స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేస్తున్న అర్చకులు

దాసోజు శ్రవణ్‌కు శ్రీశైలం అర్చకుల ఆశీర్వాదం

ఖైరతాబాద్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీగా ఎన్నికైన బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్‌కు శ్రీశైలం దేవస్థాన అర్చకులు శుక్రవారం ఆశీర్వాదం అందజేశారు. పార్టీ నాయకుడు బొలిగిద్ద అంజన్‌కుమార్ ఆధ్వర్యంలో నగరానికి వచ్చిన అర్చకులు గంగాధరస్వామి, వీరయ్య స్వామి, రఘు శర్మ, అవంచ అజయ్‌కుమార్, అవంచ చంద్రశేఖర్ దాసోజు శ్రవణ్ దంపతులను ఆశీర్వదించి ప్రసాదంతో పాటు మల్లికార్జునస్వామి, భ్రమరాంబిక అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వినయ్ యాదవ్, బంటారం చంద్రశేఖర్‌రెడ్డి, అంజన్‌కుమార్ పాల్గొన్నారు.

సోదరుడి భార్య పట్ల అనుచిత ప్రవర్తన.. కేసు నమోదు

బంజారాహిల్స్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): సోదరుడి భార్యను దుర్భాషలాడి, ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదైంది. ఫిలింనగర్ జ్ఞానీ జైల్‌సింగ్‌నగర్‌కు చెందిన దివ్యదుర్గ భర్త కరోనా సమయంలో మృతిచెందడంతో కుమార్తెతో కలిసి ఉంటోంది. ఈ క్రమంలో ఆమె బావ ఆర్ సురేష్ ఆమె నివసిస్తున్న ఇంటిని అమ్మకానికి పెట్టినట్టు చెప్పాడు. రూ.32 లక్షలకు ఒప్పందం కుదిరిందని చెప్పడంతో దివ్యదుర్గ ఒప్పుకుంది. అయితే సురేష్ రూ.39 లక్షలకు ఒప్పందం కుదుర్చుకొని తనకు అబద్ధం చెప్పినట్లు తెలియడంతో ఈ నెల 13న అతడి వద్దకు వెళ్లి నిలదీసింది. సురేష్ ఆమెను దుర్భాషలాడి అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు ఇంట్లో నుంచి గెంటేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పోలీసుల అదుపులో హాష్ ఆయిల్ తరలిస్తున్న నిందితులు

హాష్ ఆయిల్ తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

బంజారాహిల్స్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): బాక్సుల్లో హాష్ ఆయిల్‌ని తరలిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ శాఖ అధికారులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు కథనం ప్రకారం.. రోడ్డు నంబర్ 10లోని ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ వెనుక ఉన్న ఖాళీ స్థలంలో కొందరు డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందింది. దీంతో రెండు రోజులుగా సిబ్బంది నిఘా పెట్టారు. ఈ నెల 13న అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా 88 గ్రాముల హాష్ ఆయిల్ లభించింది. విచారణలో నిందితులు రాజేష్ చౌహాన్, ఎస్.అఖిల్‌గా గుర్తించారు. నిందితుల వద్ద ఉన్న హాష్ ఆయిల్, ద్విచక్రవాహనం, రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నగలు, డబ్బులు ఉన్న బ్యాగు చోరీ

అమీర్‌పేట, మార్చి 14(ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో రెండు రోజుల క్రితం చోరీ జరిగింది. మంచంపై పెట్టిన రూ.3లక్షల 50 వేల విలువ గల 10 తులాల బంగారం, రూ.50 వేల నగదు ఉన్న బ్యాగును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అమీర్‌పేట శీష్‌మహల్ వెనుక వీధి సిక్వాడిలో నివసించే బల్బీర్ కౌర్(65) మూడు రోజుల క్రితం సాయంత్రం సమయంలో తలుపులకు గడియ పెట్టి కింది ఫ్లోర్‌కు వెళ్లింది. ఆమె తిరిగి వచ్చేసరికి తలుపులు తెరుచుకుని ఉన్నాయి. మంచంపై ఉన్న బ్యాగు సైతం కనిపించలేదు. ఎంత వెతికినా బ్యాగు కనిపించకపోవడంతో బల్బీర్ కౌర్ ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూబ్లీహిల్స్‌లో కారు బీభత్సం

బంజారాహిల్స్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లో కారు బీభత్సం సృష్టించింది. అతి వేగంగా వెళ్తూ ఫుట్‌పాత్ పైకి దూసుకెళ్లింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మాదాపూర్ వైపు నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 45 మీదుగా ఓ కారు బంజారాహిల్స్ వైపు వెళ్తోంది. సినీ నటుడు బాలకృష్ణ నివాసం వద్దకు రాగానే అతివేగం కారణంగా అదుపు తప్పి ఫుట్‌పాత్ పైకి ఎక్కి అక్కడున్న ఫెన్సింగ్‌ను ఢీకొట్టి ఆగిపోయింది. అదృష్టవశాత్తూ కారులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.ఈ ఘటనలో ఫెన్సింగ్, కారు ధ్వంసమయ్యాయి. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదానికి కారణమైన కారు

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని అరెస్ట్ చేయాలి

- మాదిగ దండోరా అధ్యక్షుడు సతీష్

ఖైరతాబాద్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): దళిత నాయకుడైన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచితంగా ప్రవర్తించిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ తెలంగాణ మాదిగ దండోరా నాయకులు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు దేవని సతీష్ మాదిగ మాట్లాడుతూ.. స్పీకర్ హోదాలో ఉన్న గడ్డం ప్రసాద్ ఎస్సీ కులం వారని తెలిసే కించపరిచేలా మాట్లాడారన్నారు. అసెంబ్లీలో దళిత స్పీకర్‌ను అవమానించిన జగదీష్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు మేరీ మాదిగ, పాలడుగు శ్రీనివాస్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న మాదిగ దండోరా నాయకులు

జగదీశ్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

అమీర్‌పేట, మార్చి 14(ఆంధ్రజ్యోతి): శాసనసభ స్పీకర్ పట్ల బీఆర్ఎస్ పార్టీ నాయకుల తీరు సరికాదని టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ స్టేట్ కోఆర్డినేటర్ కమ్మగోని చౌదరిగౌడ్ అన్నారు. శుక్రవారం ఎస్ఆర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్పీకర్ స్థాయిని కించపరిచేలా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దీన్ని బట్టి దళితులంటే వారికి ఎంత ప్రేమ ఉందో ప్రజలకు అర్థమవుతుందన్నారు. జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను అవమానపరిచారని, ఆయన తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయి మహిళల రగ్బీ పోటీలు ప్రారంభం

బోయిన్‌పల్లి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లిలోని కృష్ణస్వామి ప్లే గ్రౌండ్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉమెన్స్ రగ్బీ పోటీలు ప్రారంభమయ్యాయి. మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలు గ్రామ స్థాయి నుంచి ఒలింపిక్స్ స్థాయికి ఎదగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రగ్బీ లీగ్ క్రీడలను ప్రోత్సహించడం హర్షణీయమని ఆయన పేర్కొన్నారు. యువత నుంచి మంచి స్పందన వస్తుండటంతో రగ్బీ క్రీడ అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. ఎంతో కష్టమైన ఈ క్రీడా పోటీల్లో బాలికలు, మహిళలు పాల్గొనడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ పోటీల్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రగ్బీ క్రీడాకారులతో పాటు పీఈటీలు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



రగ్బీ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేసిన ఇద్దరిపై కేసు

అమీర్‌పేట, మార్చి 14(ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన యువకుడిపై కేసు నమోదైంది. ఎస్ఆర్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్‌కు చెందిన యువతి అమీర్‌పేటలోని ఓ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. 2022లో కుమ్మరిబస్తీకి చెందిన దాసరి దిలీప్(26)తో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత ప్రేమించుకున్నారు. రెండేళ్ల పాటు కలిసి తిరిగారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించిన దిలీప్ ఆమెను పలుమార్లు రూమ్‌కు తీసుకువెళ్లి శారీరకంగా కలిశారు. ఈ క్రమంలో పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో అతడు ముఖం చాటేసి మరో యువతితో తిరగడం ప్రారంభించాడు. దీంతో ప్రేమ, పెళ్లి పేరుతో యువతులను లొంగదీసుకుని వారి వితాలతో ఆడుకుంటున్నాడంటూ ఆ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మధురానగర్‌లో మరో ఘటన..

బోరబండ, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకుంటానని నమ్మించిన యువతిని మోసం చేసిన వ్యక్తిపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గతేడాది మార్చిలో అద్దె ఇంటి కోసం శ్యామ్‌లాల్ అనే వ్యక్తి మధురానగర్ పరిధిలో వెతుకుతుండగా ఓ యువతి పరిచయమైంది. పరిచయం ప్రేమగా మారడంతో పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. దీంతో పలుమార్లు శారీరకంగా కలిశారు. ఇటీవల ఆ యువతి పెళ్లి చేసుకోవాలని శ్యామ్‌లాల్‌ను అడగ్గా తనకు ఇంతకు ముందే పెళ్లయిందని, పిల్లలు సైతం ఉన్నారని చెప్పాడు. అయినప్పటికీ తనని పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. అయితే త్వరగా పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో అతడి తల్లి, చెల్లి ఆమెను బెదిరించారు. దీంతో శ్యామ్‌లాల్‌పై చర్యలు తీసుకోవాలంటూ మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో యువతి ఫిర్యాదు చేసింది.

వ్యక్తిపై దాడి చేసిన యువకులపై కేసు నమోదు

ఖైరతాబాద్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): రాకపోకలకు అడ్డుగా ఉన్న యువకులను పక్కకు తప్పుకోవాలని కోరగా వారితో పాటు మరికొందరు వచ్చి వ్యక్తిపై దాడి చేసిన ఘటన ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్ డబుల్ బెడ్‌రూం సముదాయంలో నివసించే డీబీ నరేష్ (49) గురువారం రాత్రి విధులు ముగించుకొని ఐమాక్స్ ముందున్న రోడ్డు నుంచి డబుల్ బెడ్‌రూం ఇళ్ల వైపు వెళ్తుండగా కొందరు యువకులు ద్విచక్రవాహనాలు రోడ్డుపై పార్క్ చేసి మాట్లాడుకుంటున్నారు. రోడ్డు మధ్యలో నుంచి పక్కకు వెళ్లి మాట్లాడుకోండని నరేష్ యువకులకు చెప్పి ముందుకు వెళ్తుండగా వారు అడ్డుకొని పరుష పదజాలంతో దూషించారు. మరికొందరిని పిలిచి అతడిపై దాడి చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేశారు. యువకులు ఖైరతాబాద్ గాంధీనగర్‌కు చెందినవారుగా గుర్తించారు. గతంలో జరిగిన పలు దాడుల కేసుల్లోనూ ఈ యువకుల ప్రమేయం ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

నగల దుకాణంలో చోరీ చేసిన వ్యక్తిపై..

పంజాగుట్ట, మార్చి 14(ఆంధ్రజ్యోతి): బంగారం కొనుగోలు చేయడానికి వచ్చిన ఓ వ్యక్తి సిబ్బంది కళ్లు గప్పి బంగారు పెండెంట్ (లాకెట్)ను దొంగిలించాడు. దాని స్థానంలో బంగారు పూత పూసిన పెండెంట్ పెట్టాడు. ఈ ఘటన సోమాజిగూడలోని ఓ జ్యువెలరీ షాపులో ఆలస్యంగా వెలుగు చూసింది. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 17న ఓ వ్యక్తి సోమాజిగూడలోని లలిత జ్యువెలరీకి వచ్చాడు. బంగారు పెండెంట్ కావాలని సేల్స్ సిబ్బందిని అడిగాడు. వారు అతడికి వివిధ మోడల్స్‌లో ఉన్న పెండెంట్‌లను చూపించారు. ఈ సమయంలో సిబ్బంది దృష్టి మళ్లించిన అతడు 20 గ్రాముల బరువు ఉన్న ఓ పెండెంట్‌ను దొంగిలించాడు. దాని స్థానంలో అదే సైజ్‌లో ఉన్న బంగారు పూత పూసిన వెండి పెండెంట్‌ను ఉంచాడు. అయితే ఇటీవల ఆడిట్ చేస్తున్న సమయంలో విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే వారు సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి మోసం చేసిన వ్యక్తిని గుర్తించారు. షోరూం మేనేజర్ గురువారం రాత్రి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న జనసేన నాయకులు

తెలంగాణలో జనసేన బలోపేతానికి కృషి

ఎర్రగడ్డ, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని ఆ పార్టీ నాయకులు బడే విశ్వేశ్వరరావు, మతి శ్రీనివాస్, ప్రభు చైతన్య అన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మోతీనగర్ చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద జనసేన నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఇతర పార్టీలతో కలిసి జనసేన ప్రభుత్వం ఏర్పాటవుతుందన్నారు. అందుకు పార్టీ శ్రేణులంతా అంకితభావంతో పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మట్ట శ్రీనివాస్, బి.శ్యాంప్రసాద్, పుష్పాల నాగేంద్ర, సింహాద్రి రాధాకృష్ణ, అశోక్ గాంధీ, వీర మహిళలు పాల్గొన్నారు.



రాధాకృష్ణులకు అభిషేకం చేసేందుకు ఏర్పాట్లు చేసిన అర్చకులు

స్వర్ణ దేవాలయంలో 'గౌర పూర్ణిమ' వేడుకలు

బంజారాహిల్స్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): చైతన్య మహాప్రభు అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీ గౌర పూర్ణిమ వేడుకలను శుక్రవారం బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని లక్ష్మీనరసింహస్వామి(స్వర్ణ)దేవాలయంలోని హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణులకు నితాయ్ గౌరాంగ అష్టోత్తరశత కలశ మహాభిషేకం చేశారు. అనంతరం 56 రకాల వంటకాలతో చప్పన్ బోగ్, అనంతరం మహా పల్లకి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూవ్‌మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస్, హరే కృష్ణ యూత్‌వింగ్ సభ్యులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బీఆర్ఎస్ నాయకుడి మృతి

రాజేంద్రనగర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ సర్కిల్ సీనియర్ నాయకుడు, బీఆర్ఎస్ ప్రేమావతిపేట్ అధ్యక్షుడు బండి వెంకట్‌రెడ్డి(73) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. ఆయన ప్రేమావతిపేట్ గ్రామ వార్డు కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 1987లో టీడీపీ తరఫున 17వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓడిపోయారు. సుదీర్ఘకాలం టీడీపీలో పనిచేసిన ఆయన మంచి వక్తగా పేరు తెచ్చుకున్నారు. వెంకట్‌రెడ్డికి భార్య ఉమారాణి, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, బస్తీ పెద్దలు నివాళులర్పించారు. అనంతరం ప్రేమావతిపేట్ శ్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి.

రోడ్డును విస్తరించాలని ప్రజావాణిలో వినతి

అడ్డగుట్ట, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): తుకారాంగేట్ రియో పాయింట్ హోటల్ వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు, స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డును విస్తరించాలని బీజేపీ నాయకుడు నర్సింగ్‌రావు ప్రజావాణిలో పాటు సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం తుకారాంగేట్‌లో విలేకరులతో మాట్లాడుతూ, రియో పాయింట్ హోటల్ నుంచి తుకారాం గేట్ వరకు రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఉదయం సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ట్రాఫిక్ సమస్యపై ట్రాఫిక్ పోలీసులకు, రోడ్డును విస్తరించాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశానని నర్సింగ్‌రావు తెలియజేశారు.



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

ఘనంగా చండీహోమం

సికింద్రాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): పౌర్ణమి సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో శుక్రవారం చండీహోమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హోమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ సభ్యుడు కామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ డివిజన్ అధ్యక్షుడు నరేష్ కుటుంబసభ్యులు, నాయకులతో భరత్‌గౌడ్

బీజేపీ బలోపేతానికి సమష్టిగా పనిచేయాలి

● సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్

బౌద్ధనగర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలంతా కలిసి పని చేయాలని ఆ పార్టీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ అన్నారు. శుక్రవారం సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు ఈవీ నరేష్ ఇంటికి పార్టీ నాయకులతో కలిసి భరత్‌గౌడ్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. నాయకులు,కార్యకర్తల ఇంటికి వెళ్తే వారిలో ఉత్సాహం పెరిగి పార్టీ అభివృద్ధి కోసం మరింత పాటుపడతారనే ఉద్దేశంతోనే తాను డివిజన్ అధ్యక్షుడి ఇంటికి వచ్చానన్నారు. డివిజన్ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ, జిల్లా అధ్యక్షుడు తమ ఇంటికి రావడం చాలా సంతోషకరంగా ఉందని, డివిజన్‌లో బీజేపీ బలోపేతానికి అందరితో కలిసికట్టుగా పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, కన్వీనర్ కందాడి నాగేశ్వర్‌రెడ్డి, ముఖ్యనేతలు కనకట్ల హరి, ప్రభుగుప్తా, అంబాల రాజేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రవిప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఈసీఐఎల్ చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

జగదీష్‌రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం

● ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఏఎస్‌రావునగర్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు ఈసీఐఎల్ చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్ గొంతునొక్కేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సస్పెన్షన్లను ఆయుధంగా మలుచుకున్నారని విమర్శించారు. అనంతరం పోలీసులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను అదుపులోకి తీసుకుని సొంతపూచీకత్తుపై వదిలిపెట్టారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గుండారపు శ్రీనివాస్‌రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని అరెస్ట్ చేయాలి

● మాదిగ దండోరా అధ్యక్షుడు సతీష్

ఖైరతాబాద్, మార్చి 14(ఆంధ్ర జ్యోతి): దళిత నాయకుడైన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచితంగా ప్రవర్తించిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ తెలంగాణ మాదిగ దండోరా నాయకులు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు దేవని సతీష్ మాదిగ మాట్లాడుతూ.. స్పీకర్ హోదాలో ఉన్న గడ్డం ప్రసాద్ ఎస్సీ కులం వారని తెలిసే కించపరిచేలా మాట్లాడారన్నారు. అసెంబ్లీలో దళిత స్పీకర్‌ను అవమానించిన జగదీష్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు మేరీ మాదిగ, పాలడుగు శ్రీనివాస్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న మాదిగ దండోరా నాయకులు

ఉత్సాహంగా హోలీ

రంగులమయంగా కాలనీలు, బస్తీలు

లష్కర్‌లో ఘనంగా హోలీ వేడుకలు

లష్కర్‌లో హోలీ సంబురాలు అంబరాన్ని అంటాయి. కుల, మత, భాష, వయోభేదం లేకుండా అందరూ ఉత్సాహంగా హోలీ ఆడారు. మ్యూజిక్ సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకొని పాటలకు అనుగుణంగా నృత్యాలు చూస్తూ, కేరింతలు కొడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోని కాలనీలు, బస్తీలు, అపార్టుమెంట్లు హోలీ రంగులతో నిండిపోయాయి. కంటోన్మెంట్‌లోని కొన్ని ఫంక్షన్ హాళ్లలో ఏర్పాటు చేసిన హోలీ వేడుకలకు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు, అధికార, అనధికార ప్రముఖులు హోలీ సంబురాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

(సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ జోన్ బృందం)



తార్నాకలోని తన నివాసంలో హోలీ జరుపుకుంటున్న మాజీ మేయర్ బండ కార్తీకాచంద్రారెడ్డి తదితరులు



తుకారాంగేట్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుడు నక్కా మధు ఆధ్వర్యంలో...



అడ్డగుట్ట ఏ- సెక్షన్‌లో హోలీ సంబురాల్లో చిన్నారులు



తిరుమలగిరి ఎన్‌బీహెచ్ కాలనీ పార్కులో... కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు ప్యారసాని భాగ్యశ్రీ తదితరులు

ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి : మాజీ మంత్రి మల్లారెడ్డి

బోయిన్‌పల్లి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని ఆయన నివాసం వద్ద టింకు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ సంబురాలు అంబరాన్ని అంటాయి. మల్లారెడ్డి నివాసం వద్దకు ఉదయం బ్యాండ్ బాజాలతో స్థానికులు అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. మల్లారెడ్డి తన సతీమణి కల్పనారెడ్డి, కుమారుడు డాక్టర్ భద్రారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఆయన సతీమణి మమతారెడ్డి తదితరులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. మల్లారెడ్డి తన అల్లుడు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి రంగులు పూసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మామ, అల్లుడు కలిసి తీన్మార్ నృత్యాలు చేశారు. మల్లారెడ్డి డప్పు వాయిస్తూ డాన్స్ చేయడం అందరినీ ఆకట్టుకుంది. వేడుకలలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు పాండుయాదవ్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి



బండిమెట్‌లో బీఆర్ఎస్ నాయకుడు నాగులు ఆధ్వర్యంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు



కంటోన్మెంట్ భావన కాలనీలో... కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్



బౌద్ధనగర్‌లో డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు



మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావును తార్నాకలోని ఆయన నివాసంలో కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపి సన్మానిస్తున్న బీజేపీ నేత మేకల సారంగపాణి తదితరులు



బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తదితరులు



స్థానిక మహిళలతో కలిసి హోలీ ఆడిన మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత



బోయిన్‌పల్లిలోని తన నివాసం వద్ద భార్య మమతారెడ్డితో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



వారాసిగూడలో హోలీ ఆడుతున్న చిన్నారులు



వారాసిగూడలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సుధాకర్‌గుప్తా, దాచేపల్లి శ్రీనివాస్ తదితరులు

సమసమాజ స్థాపనకు కృషి చేయాలి

● శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త కృష్ణ ప్రసాద్

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 14(ఆంధ్రజ్యోతి) : యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే బాధ్యత పాలకులదేనని, భగత్ సింగ్ కలలు గన్న అవినీతి, దోపిడీ, అక్రమాలు లేని సమసమాజ స్థాపనకు పౌరులంతా కృషి చేయాలని శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని క్రికెట్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్నో క్రీడలు అంతరించి పోతున్నాయని, వాటిని గుర్తించి కాపాడాల్సిన బాధ్యత పాలకులదేనని అన్నారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం చిరు ప్రాయంలోనే పోరాడి వీరమరణం పొందారని, ఆయన ఆశయ సాధనకు నేటి యువత పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, కార్యవర్గ సభ్యులు మాజీద్, కల్యాణ్, అనిల్, హేమంత్, బాలు, విజయ్, మహేష్‌తో పాటు పది జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణ ప్రసాద్



కల్యాణోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

కనుల పండువగా సత్యదేవుని కల్యాణం

రామంతాపూర్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): రామంతాపూర్ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సత్యదేవుని కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి, ఆలయ ఈఓ విజయ భారతి, ఫౌండర్ ట్రస్టీ కోట్ల నర్సింహారెడ్డి, క్లర్క్ శంకర్, కమిటీ సభ్యులు పూస సత్తయ్య, విజయ భాస్కర్, ముత్యాల బాబు, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గుప్తా, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చిత్రప్రదర్శన

మారేడుపల్లి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): హోలీ సందర్భంగా మారేడుపల్లి అశ్విని నగర్ కాలనీలో శుక్రవారం బలరాం ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు మడిపడిగ శ్రీకాంత్ ఆనంద్ ఆధ్వర్యంలో చిత్రకళా ప్రదర్శనను ప్రారంభించారు. ప్రముఖ చిత్ర కళాకారుడు, దివంగత మడిపడగ బలరాం ఆచార్య గీసిన చిత్రాలతో పాటు డిజిటల్, కోలాగ్రాఫ్, కోలైట్ వంటి విభిన్నమైన చిత్రాలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.





ప్రదర్శనలో ఉంచిన చిత్రాలు

రాష్ట్రస్థాయి ఉమెన్స్ రగ్బీ పోటీలు ప్రారంభం

బోయిన్‌పల్లి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లిలోని కృష్ణస్వామి ప్లే గ్రౌండ్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉమెన్స్ రగ్బీ పోటీలు ప్రారంభమయ్యాయి. మాజీ మంత్రి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికలు గ్రామస్థాయి నుంచి ఒలింపిక్స్‌కు ఎదగాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రగ్బీ లీగ్ క్రీడలను ప్రోత్సహించడం హర్షణీయమన్నారు. యువత నుంచి మంచి స్పందన వస్తుండటంతో రగ్బీ క్రీడ అభివృద్ధి చెందుతోందని అన్నారు. ఎంతో కష్టమైన ఈ క్రీడా పోటీల్లో బాలికలు, మహిళలు పాల్గొనడం అభినందనీయమన్నారు. పోటీల్లో ప్రతి ఒక్కరూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ పోటీలకు ఎంపిక కావాలని మల్లారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు, పీఈటీలు, కోచ్‌లు పాల్గొన్నారు.



రగ్బీ పోటీలను ప్రారంభిస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

నగలు, డబ్బులు ఉన్న బ్యాగు చోరీ

అమీర్‌పేట, మార్చి 14(ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో రెండు రోజుల క్రితం చోరీ జరిగింది. మంచంపై పెట్టిన రూ.3లక్షల 50 వేల విలువ గల 10 తులాల బంగారం, రూ.50 వేల నగదు ఉన్న బ్యాగును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అమీర్‌పేట శీష్‌మహల్ వెనుక వీధి సిక్వాడిలో నివసించే బల్బీర్ కౌర్(65) మూడు రోజుల క్రితం సాయంత్రం సమయంలో తలుపులకు గడియ పెట్టి కింది ఫ్లోర్‌కు వెళ్లింది. ఆమె తిరిగి వచ్చేసరికి తలుపులు తెరుచుకుని ఉన్నాయి. మంచంపై ఉన్న బ్యాగు సైతం కనిపించలేదు. ఎంత వెతికినా బ్యాగు కనిపించకపోవడంతో బల్బీర్ కౌర్ ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫుట్‌పాత్‌పైకి దూసుకెళ్లిన కారు

బంజారాహిల్స్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లో కారు బీభత్సం సృష్టించింది. అతి వేగంగా వెళ్తూ ఫుట్‌పాత్ పైకి దూసుకెళ్లింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మాదాపూర్ వైపు నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 45 మీదుగా ఓ కారు బంజారాహిల్స్ వైపు వెళ్తోంది. సినీ నటుడు బాలకృష్ణ నివాసం వద్దకు రాగానే కారు అతివేగం కారణంగా అదుపు తప్పి ఫుట్‌పాత్ పైకి ఎక్కి అక్కడున్న ఫెన్సింగ్‌ను ఢీకొట్టి ఆగిపోయింది. అదృష్టవశాత్తూ కారులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.ఈ ఘటనలో ఫెన్సింగ్, కారు ధ్వంసమయ్యాయి. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఫెన్సింగ్‌ను ఢీకొన్న కారు

సోదరుడి భార్యతో అనుచిత ప్రవర్తన.. కేసు నమోదు

బంజారాహిల్స్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): సోదరుడి భార్యను దుర్భాషలాడి, ఆమెతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదైంది. ఫిలింనగర్ జ్ఞానీ జైల్‌సింగ్‌నగర్‌కు చెందిన దివ్యదుర్గ భర్త కరోనా సమయంలో మృతిచెందడంతో కుమార్తెతో కలిసి ఉంటోంది. ఈ క్రమంలో ఆమె బావ ఆర్ సురేష్ ఆమె నివసిస్తున్న ఇంటిని అమ్మకానికి పెట్టినట్టు చెప్పాడు. రూ.32 లక్షలకు ఒప్పందం కుదిరిందని చెప్పడంతో దివ్యదుర్గ ఒప్పుకుంది. అయితే సురేష్ రూ.39 లక్షలకు ఒప్పందం కుదుర్చుకొని తనకు అబద్ధం చెప్పినట్లు తెలియడంతో ఈ నెల 13న అతడి వద్దకు వెళ్లి నిలదీసింది. సురేష్ ఆమెను దుర్భాషలాడి అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు ఇంట్లో నుంచి గెంటేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పోలీసుల అదుపులో హాష్ ఆయిల్ తరలిస్తున్న నిందితులు

హాష్ ఆయిల్ తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

బంజారాహిల్స్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): బాక్సుల్లో హాష్ ఆయిల్‌ని తరలిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ శాఖ అధికారులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు కథనం ప్రకారం.. రోడ్డు నంబర్ 10లోని ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ వెనుక ఉన్న ఖాళీ స్థలంలో కొందరు డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందింది. దీంతో రెండు రోజులుగా సిబ్బంది నిఘా పెట్టారు. ఈ నెల 13న అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా 88 గ్రాముల హాష్ ఆయిల్ లభించింది. విచారణలో నిందితులు రాజేష్ చౌహాన్, ఎస్.అఖిల్‌గా గుర్తించారు. నిందితుల వద్ద ఉన్న హాష్ ఆయిల్, ద్విచక్రవాహనం, రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.